ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్: అనంతపురం శుక్రవారం 17-5-2024 సంపుటి :1 సంచిక :258 పేజీలు : 4 వెల : 5-00



## కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై
# ఇడి అభ్యంతరం

సుప్రీంలో వాదనలు వినిపించిన ఇడి

బెయిల్ విషయంలో రాజీ లేదని సుప్రీం స్పష్టీకరణ

వివరాలు 2లో

## ఎపిలో ఇసుక
# అక్రమ తవ్వకాలు

మిగతా 2లో



- ఎన్జీటీ ఆదేశాలకు విరుద్ధంగా చర్యలు
- ఎపి ప్రభుత్వ తీరుపై సుప్రీం ఆగ్రహం
- ఇసుక అక్రమ తవ్వకాల నిరోధానికి కమిటీ
- తదుపరి విచారణ జూలై 15కు వాయిదా

న్యూఢిల్లీ,మే16ఆంధ్రప్రగతి
ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీం ఆదేశాలను సైతం పట్టించుకోకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలను సాగించిన ఏపీ ప్రభుత్వంపై సుప్రీం ధర్మాసనం మండిపడింది. అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమిటీలో కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధి కారులను కూడా నియమించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. నాలుగు రోజుల్లోపు అక్రమ ఇసుక



# డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ వ్యవహారం

- మెడికల్ అధికారిపై సర్వత్రా ఆగ్రహం
- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు

వివరాలు 2లో

## సీఎం జగన్ ప్రమాణస్వీకార తేదీ ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ



విజయవాడ: ఆంధ్రప్రగతి
ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, మంత్రి బొత్స సత్యనారాయణ విశ్వాసం వ్యక్తం చేశారు. జూన్ 9 న విశాఖ వేదికగా జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని, అలా జరగాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.' జున 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. రాష్టంలో ప్రజలు మళ్లీ జగన్ అధికారంలోకి రావాలని అనుకుంటున్నారు. దేశంలో నూతన ట్రెండ్‌ని జగన్ తీసుకొచ్చారు.

# మహానాడు కార్యక్రమానికి బ్రేక్

## ఎన్నికల ఫలితాల కారణంగా రద్దు
## యధావిధిగా గ్రామాల్లో రక్తదాన శిబిరాలు
## జెండా విష్కరణలు చేపట్టాలి: బాబు



అమరావతి,మే16ఆంధ్రప్రగతి
ప్రతీ ఏటా పండుగలా జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి ఈసారి కాస్త బ్రేక్ పడింది. అందుకు ఎన్నికల పలితాలే కారణం. ఈనెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు జరగాల్సి ఉంది.
అయితే జూన్ 4న ఎన్నికల ఫలి తాలు, అందుకు ఏర్పా ట్లు, అనం తరం ప్రభుత్వం ఏర్పాటు హడావుడి ఉండ టంతో వాయిదా వేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ విషయాన్ని టెలికా న్ఫరెన్స్‌లో అధినేత చంద్ర బాబు నాయుడు వెల్లడించారు. అయితే మహా నాడు మాదిరిగా అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్‌కు నివాళి, పార్టీ జెండాలు ఎగురవేయడం, రక్తదాన శిబిరాలు యధావిధిగా ఉంటాయని అధినేత చెప్పారు. తిరిగి ఎప్పుడు మహానాడు నిర్వహించాలి?.. తేదీలపై మరోసారి ప్రకటన చేద్దామని టీడీపీ

- మిగతా 2లో పేజిలో

# ఎపి ఫలితాలతో దేశం షాక్ అవుతుంది



## మళ్లీ విజయం వైకాపాదే అన్న జగన్
## గతం కన్నా ఎక్కువ సీట్లు సాధిస్తున్నాం
## ఐప్యాక్ ప్రతినిధులతో సరదా సమావేశంలో వెల్లడి

విజయవాడ,మే16ఆంధ్రప్రగతి
ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని, మళ్లీ అధికారంలోకి రాబోతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలపై జగన్ స్పందించారు. మళ్లీ మనదే అధికారం అన్నారు. గురువారం మధ్యాహ్నం ఐప్యాక్ ప్రతినిధులతో భేటీ అయిన సీఎం జగన్ ఎన్నికల ఫలితాల్ని అంచనా వేశారు. మళ్లీ అధి కారంలోకి వస్తున్నాం. మరోసారి చరిత్ర సృష్టించబోతున్నాం. 2019లో 151 సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలిచాం. ఈసారి గతంలో కంటే ఎక్కువ సీట్లే గెలుస్తాం. ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించ బోతోంది. జూన్4వ తేదీన రాబోయే ఏపీ ఫలితాలు చూసి దేశం షాక్ అవుతుంది. ఫలితాల తర్వాత దేశం మొత్తం మనవైపే చూస్తుందని అన్నారు. ప్రశాంత్ కిషోర్ ఆలోచించలేనన్ని సీట్లు



వస్తాయి. ప్రశాంత్ కిషోర్ చేసేది ఏమీ లేదు. అంతా టీమే చేస్తుంది. వచ్చే ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ప్రజలకు ఇంకా

- మిగతా 2లో పేజిలో

# థియేటర్ల మూసివేత
# వ్యక్తిగత నిర్ణయం

## ఐపిఎల్, ఎన్నికల కారణంగా ప్రేక్షకులు కరువు
## తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి వెల్లడి




హైదరాబాద్,మే1ఆంధ్రప్రగతి
ఓ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం వల్లే థియేటర్లలో ప్రస్తుతం సినిమాలు ప్రదర్శితం కావడం లేదని వస్తున్న వార్తలను టీఎఫ్‌పీసీ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఖండించింది. అది థియేటర్ల యజమానుల వ్యక్తిగతమని పేర్కొంది. ఈమేరకు టీఎఫ్‌పీసీ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.'గుంటూరు సహా ఆంధ్రాలోని పలువురు సినిమా థియేటర్ల యజమానులు కొన్ని నెలలుగా తగిన ఆదాయం పొందలేకపోతున్నారని, దీంతో డిజిటల్ ప్రొవైడర్లకు ఛార్జీలు చెల్లించలేకపోతున్నారన్న కారణాన్ని చూపుతూ సినిమా

- మిగతా 2లో పేజిలో

# ఎపిలో ఇసుక అక్రమ తవ్వకాలు

(మొదటి పేజి (తరువాయి)

రీచ్‌లను సందర్శించి వాటినినిలిపివేయడానికి తగిన చర్యలను తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక సెల్ లను కూడా ఏర్పాటు చేయాలని సుప్రీం ఆదేశించింది.అక్రమ ఇసుక తవ్వకాలను నిషేధించడానికి పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇవ్వాలి. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలను కూడా ఏర్పాటు చేయాలి.

తమ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటాం. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు నియమించిన అధికారులుగా గుర్తెరిగి విధులను నిర్వర్తించాలి. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోండని సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ధృవీకరించింది. ఆ మేరకు మధ్యంతర నివేదికను సమర్పించింది. 10 వేల కోట్ల రూపాయల మేరకు అక్రమ ఇసుక రవాణా జరిగిందని ప్రతివాది తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఫోటోలు, ఆధారాల సహా ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ నేడు సుప్రీం ముందు ఉంచారు. జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణం నిలిపివేయడానికి వెంటనే అధికారుల బృందాలను క్షేత్ర స్థాయికి పంపాలని గత వారం సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు కూడా క్షేత్ర స్థాయికి వెళ్లి అక్రమ ఇసుక తవ్వకాలు ఆపేశారా.. లేదా? అన్నది తనిఖీ చేయాలని కూడా సుప్రీం ఆదేశించింది. ఇసుక అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. ఏపీ ప్రభుత్వం చర్యలన్నీ కాగితాలకే పరిమితమని తమకు తెలుసని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. టోల్‌ఫ్రీ నంబర్, ఈమెయిల్ ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం కల్పించాలని సూచించింది. కేంద్ర పర్యావరణశాఖ తరచూ తనిఖీలు చేపట్టాలని.. ఆ సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు చెప్పాక కూడా యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరపు న్యాయవాది తెలపగా.. కోర్టు ఉత్తర్వులను అనంతరం తదుపరి విచారణ జులై 15కి వాయిదా వేసింది.

# డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ వ్యవహారం

కామారెడ్డి,మే16 మహిళ మెడికల్ ఆఫీసర్లను కామారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ లైంగిక వేధింపుల ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఈ ఘటనపై సర్వత్రా నిరసనలు వస్తున్నాయి. కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ క్రమంలో డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ పై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళా మెడికల్ ఆఫీసర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద 7 కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. తమను ఏడాదిన్నర కాలంగా లైంగికంగా వేధిస్తున్నట్లు ఫిర్యాదులో మహిళ మెడికల్ ఆఫీసర్లు పేర్కొన్నారు.

డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్‌ను దేవునిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కామారెడ్డి డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాది కాలంగా తమను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడంటూ మహిళ మెడికల్ ఆఫీసర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర వైద్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు. వివాదాస్పద వ్యాఖ్యలు, వేధింపుల ఘటనపై డీఎంహెచ్ఓపై ఉన్నతాధికారులు సైతం ఫైర్ అయ్యారు. లైంగిక వేధింపుల ఘటనపై డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ అడిషనల్ డైరక్టర్ అమర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ విచారణలో తమను లైంగికంగా వేధింపులకు గురి చేశారని 10 మందికి పైగా మహిళా మెడికల్ ఆఫీసర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కామారెడ్డి డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, సూపరింటెండెంట్ శ్రీనునాయక్‌ను బుధవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లక్ష్మణ్ సింగ్, శ్రీనునాయక్‌పై తాజాగా మరికొందరు పీహెచ్‌సీల మహిళా మెడికల్ ఆఫీసర్లు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు అధికారులపై 354, 354 డీ, 509 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు.

డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, సూపరింటెండెంట్ శ్రీను నాయక్ తనిఖీల పేరిట వస్తూ తమను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ జిల్లాలోని పలు పీహెచ్‌సీలకు చెందిన 21 మంది మహిళా మెడికల్ ఆఫీసర్లు 10 రోజుల కింద వైద్యారోగ్య శాఖకు ఫిర్యాదు చేశారు. 'పీహెచ్‌సీకి వచ్చినప్పుడు డీఎంహెచ్‌వో పక్కన కూర్చొమనేవారు.. కూర్చోకపోతే పనిలో లోపాలు వెతికి వేధించేవారు. ఫోన్ చేసి మరీ సంసారం జీవితం ఎలా సాగుతుందంటూ అభ్యంతరకరంగా మాట్లాడేవారు' అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడీహెచ్ అమర్‌సింగ్ నాయక్ బుధవారం కామారెడ్డి డీఎంహెచ్‌వో కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇరు వర్గాలను పిలిపించి.. వారితో మాట్లాడారు.

# బోనస్‌తో మద్దతు ధరలు చెల్లించాలి

**రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్**

కరీంనగర్,మే16: రైతులకు బోనస్ చెల్లింపు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. వందల హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అని రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు దిక్కు లేదన్నారు. రైతు బంధు, రైతు భరోసా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఛత్తీస్‌ఘఢ్ తరహాలో ఎకరాకు 500 బోనస్ ఇస్తామని రైతులకు ఎన్నికల్లో హామీ ఇచ్చి విస్మరించారన్నారు. రైతుల బోనస్ కు ఆశపడి కాంగ్రెస్‌కు ఓటువేస్తే గద్దెనెక్కిన తరవాత మాట మార్చారన్నారు. బోనస్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. క్వింటల్ వడ్లకు 2200 రూపాయల మద్దతు ధరతో పాటు 500 బోనస్ ను బేషరతుగా అందించాలన్నారు. ఇప్పటి వరకు దొడ్డు వడ్లు , సన్న వడ్లు అని గుర్తించలె..ప్రభుత్వం సన్న వడ్లను ఏ రకంగా గుర్తిస్తారు..? అని ప్రశ్నించారు. వడ్లలో గ్రేడ్ 1 మాత్రమే ఉంటుంది..ప్రభుత్వం సన్న వడ్లను ఎలా గుర్తిస్తారు అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. తెలంగాణలో యసంగి మొత్తం 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు మాత్రమే పండిస్తారు..వారికి కూడా బోనస్ ఇవ్వాల న్నారు. వెనువెంటనే ప్రభుత్వం ప్రతీ రైతుకు ఓపీఎంఎస్ ద్వారా బోనస్ ఇవ్వాలన్నారు. వడ్ల కొనుగోలు చివరి దశలో ఉన్న ఇప్పటికీ 30 లక్షలు దాటలేదంటే మిగిలినవి ఎప్పుడు పూర్తి చేస్తారన్నారు.

మా హయంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇప్పుడు మాత్రం మొత్తం కేవలం 40 లక్షలు మాత్రమే అంటున్నారు..మిగతా వడ్లు ఏమయ్యాయన్నారు. గత సంవత్సరానికి ఇప్పటికీ ధాన్యం పంట ఎందుకు తగ్గిందో న్నారు. రైతు ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన వాటిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. బోనస్ విషయంలో ప్రభుత్వం పునరలోచించకపోతే రైతుల పక్షాన మా ఉద్యమాలు తప్పవన్నారు..

# సీఎం జగన్ ప్రమాణస్వీకార తేదీ ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ

(మొదటి పేజి (తరువాయి)

రాబోయే రోజుల్లో ఇంకా మంచి పాలన చేస్తాం. పథకాలు కొనసాగిస్తూ మరింత మంచి పాలనకి శ్రీకారం చుట్టబోతున్నాం. లబ్ది చేకూరుతేనే ఓటు వేయండని అడిగిన నాయకుడు జగన్. పెద్ద ఎత్తున మహిళలు వృద్ధులు ఓటు వేయడానికి ముందుకు వచ్చారు. పథకాలు పూర్తి స్థాయిలో మళ్లీ అమలు కావాలని ప్రజలు అనుకుంటున్నారు" అని బొత్స అన్నారు.టీడీపీ కావాలని దాడులకి దిగుతోందని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. అందుకే గవర్నర్‌కి ఫిర్యాదు చేశామని, తాము మంచి చేశాము కాబట్టి నమ్మకంంగా అధికారంలోకి వస్తామని చెబుతున్నట్టు పేర్కొన్నారు. "ఎన్టీఆర్, వైస్సార్ పాలన తర్వాత మంచి పాలన జగన్ అందిస్తున్నారు. మేము సహనంతో ఉన్నాం కాబట్టి టీడీపీ దాడులు ఎక్కువ చేస్తుంది. మా నాయకుడు ఒక్క పిలుపు ఇస్తే పరిస్థితి వేరుగా ఉంటుంది. మళ్లీ ప్రభుత్వం నడపాల్సింది మేము కాబట్టి సహనంతో ఉన్నాం. ప్రజల్లో మార్పు వచ్చింది. జగన్ ఇచ్చిన పథకాలు చూసి ఓటింగ్ శాతం పెరిగింది. మేము అణగారిన వర్గాలకు ఎన్నికల్లో అవకాశం ఇచ్చాం. టీడీపీ ఎంతమందికి టిక్కెట్లు ఇచ్చిందో బయటికి తీయండి. చెప్పింది చేస్తాడు కాబట్టి జగన్‌ని ప్రజలు నమ్మి మళ్ళీ గెలిపించబోతున్నారు.హైటెక్ సిటీ కట్టింది ఎవరో నాకు తెలియదా.. నేను ఉమ్మడి రాష్టంలో మంత్రిగా చేశాను. ఈ ఆఫీస్ అప్‌డేట్ చేస్తే చంద్రబాబుకి ఏం అయింది. ఎన్నికల కమిషన్ పెడింగ్ పెట్టిన డీబీటీ పథకాల అమౌంట్ ఈ రోజు ఖాతాలో పడ్డాయి" అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

# థియేటర్ల మూసివేత వ్యక్తిగత నిర్ణయం

(మొదటి పేజి (తరువాయి)

ప్రదర్శనలు నిలిపివేసినట్టు మా దృష్టికి వచ్చింది. తెలంగాణలోనూ కొందరు థియేటర్ల యజమా నులు.. ఆశించిన స్థాయిలో ప్రేక్షకులు రావడం లేదని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ఎన్నికలు, ఐపీఎల్ కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. ఓ అసోసియేషన్ వల్లే థియేటర్లు మూతపడ్డాయంటూ వస్తున్న వార్తలను మేం ఖండిస్తున్నాం"సినిమా థియేటర్ యజమానులుగానీ, మరే ఇతర అసోసియేషన్‌గానీ అపెక్స్ బాడీలకు (తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి) ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. కాబట్టి 'థియేటర్లు బంద్' అనే ప్రచారంలో నిజం లేదు.

మా సంస్థలు తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తాయి' అని ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు బుధవారం నుంచి పది రోజులపాటు ప్రదర్శనల్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం

న్యూఢిల్లీ,మే16 లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ గెలిస్తే జూన్ 2వ తేదీన తిరిగి తాను జైలుకెళ్లాల్సిన అవసరం ఉండదని ఢిల్లీ సిఎం అరవింద్ కేజీవ్రాల్ సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో అన్నారు. అయితే అరవింద్ కేజీవ్రాల్ ప్రసంగంపై ఇడి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఇడి పిటిషన్ దాఖలు చేసింది. ఇడి తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అరవింద్ కేజీవ్రాల్ వ్యాఖ్యలపై 'అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం.. దీనిపై మేం ఏమీ చెప్పలేం' అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. కేజీవ్రాల్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసి, ఆయన్ని జైలు పంపాలన్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. కాగా, కేజీవ్రాల్ ఎప్పుడు కోర్టులో లొంగిపోవాలో తమ ఆదేశాల్లో స్పష్టంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు ఆదేశమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.

# ఏపీలో హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సంచలన ఆదేశాలు




న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా, పోలింగ్ అనంతరం చెలరేగిన అల్లర్లు, హింసాత్మక ఘటనలపై సీరియస్ అయిన కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యులైన అధికారులపై సంచలన చర్యలు తీసుకుంది.పల్నాడు, అనంత పురం ఎస్పీలను ఈసీ సస్పెండ్ చేసింది. సదరు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక తిరుపతి ఎస్పీపై బదిలీ వేటు వేసింది.వీరితో పాటు పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లోని 12 మంది పోలీసు అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ 12 మంది అధికారులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ని కూడా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. హింసాత్మక ఘటనలపై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఐపీసీ సెక్షన్ ప్రకారం ఎఫ్ఐఆర్ అప్‌డేట్ చేయాలని స్పష్టం చేసింది.ఇక పల్నాడు జిల్లా కలెక్టర్‌పై కూడా బదిలీ వేటు వేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. పల్నాడు కలెక్టర్‌పై శాఖాపరమైన విచారణకు ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు నేడే రేపో సీఎస్‌పై వేటుపడే అవకాశం కనిపిస్తోంది. కౌంటింగ్ నేపథ్యంలో రాష్ట్రంలో ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కౌంటింగ్ ముగిసిన 15 రోజుల దాకా 25 సీఆర్‌పీఎఫ్ బలగాల్ని ఏపీ పంపించాలని సీఈసీ ఆదేశించింది. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో ఎలాంటి హింస చోటుచేసుకోకుండా ఈ బలగాలను ఉపయోగించుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది.

# ఎపి ఫలితాలతో దేశం షాక్ అవుతుంది

ఎక్కువ మేలు చేద్దాం. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని ఐప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ అన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కోసం పొలిటికల్ కన్‌స్టలెన్సీగా ఐప్యాక్ పని చేసిన సంగతి తెలిసిందే. గురువారం మధ్యాహ్నం బెంజిసర్కిల్‌లో ఉన్న ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయానికి వెళ్లిన సీఎం జగన్.

. సుమారు అరగంటపాటు అక్కడి ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐ-ప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ టీం సభ్యులతో సెల్ఫీలు దిగుతూ కాసేపు సరదాగా గడిపారు.

## మహానాడు కార్యక్రమానికి బ్రేక్

(మొదటి పేజి (తరువాయి)



చీఫ్ పేర్కొన్నారు. తాడిపత్రిలో టీడీపీ సానుభూతిపరులపై డీఎస్పీ చైతన్య చేసిన దాడిపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. అతను రాజంపేట నుంచి తాడిపత్రి ఎలా వచ్చారని బాబు ప్రశ్నించారు.. డీఎస్పీ ఆగడాలు, దౌర్జన్యకాండపై ఎన్నికల కమిషన్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే చీఫ్ సెక్రటరీ వ్యవహార శైలిపై చంద్రబాబు, పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ రెండు రోజులు ముందు డీబీటీకి నిధుల విడుదలపై హడావుడి చేయడం ఏంటని చంద్రబాబు ప్రశ్నించారు. వృద్ధుల పెన్షన్లు విషయంలో సీఎస్ వ్యవహారశైలిని కూడా టీడీపీ నేతలు ప్రస్తావించారు. అన్ని గుర్తు ఉంటాయంటూ ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు.

# 48 గంటల తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా



విశాఖపట్నం, మే 16: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఈ నేపథ్యంలో ఈవీఎంల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని కోరానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు.ఇదే అంశంపై సదరు ఉన్నతాధికారులకు తాను ఇటీవల లేఖ సైతం రాసినట్లు చెప్పారు. గురువారం విశాఖపట్నంలో కేఏ పాల్ మాట్లాడుతూ.. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంల లైవ్ టెలికాస్ట్ లింక్ కావాలని ఉన్నతాధికారులను కోరినట్లు వివరించారు.అయితే లైవ్ లింక్ ఇవ్వమని వారు తనకు సమాధానం ఇచ్చారన్నారు. దీనిపై తమకు సందేహాలున్నాయని చెప్పారు. లైవ్ లింక్ ఇవ్వడం వల్ల జిల్లా ఎన్నికల అధికారికి వచ్చిన నష్టమేమిటో తనకు అర్థం కావడం లేదన్నారు. ఉన్నతాధికారులు.. ఈ లైవ్ లింక్ ఇవ్వకుంటే తదుపరి 48 గంటల తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని కేఏ పాల్ స్పష్టం చేశారు .విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి ప్రజా శాంతి పార్టీ అభ్యర్థిగా కేఏ పాల్ బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అధికార వైసీపీ శ్రేణులు దాడులకు తెగబడుతుంది. అందుకు తిరు పతిలో చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై దాడి జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో స్ట్రాంగ్ రూమ్‌ల లైవ్ లింక్ ఇవ్వాలని కేఏ పాల్ డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

# మే 16న మైక్రోఫోన్ సృష్టికర్త శ్రీ డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్ జయంతి



డోన్ మే 16:డోన్ పట్టణం లో సామాజిక వేత్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మైక్రో ఫోన్ సృష్టికర్త డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్ జయంతి సందర్భంగా వారి చిత్రపటా నికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.హ్యూస్ 1831 మే 16 జన్మించారు. ఆయన ఒక ప్రయోగాత్మక భౌతిక శాస్త్రవేత్త. ఆయన విద్యుత్తు మరియు విద్యుత్ సంకేతాలు వంటి రంగాలలో కృషిచేశాడు. ఆయన మైక్రోఫోన్ ను కనుగొన్నాడు. థామస్ అల్వా ఎడిసన్ కనుగొన్న కార్బన్ మైక్రోఫోన్ ట్రాన్సిమిటర్ కు మార్పులు చేసి సరికొత్త మైక్రోఫోన్ కనుగొన్నాడు.అలాగే హ్యూస్ మైక్రోఫోన్మరియు టెలిప్రింటర్, రేడియో, క్రిస్టల్ రేడియో వంటివి ఆవిష్కరణలు చేశాడు.ఆయన మంచి సంగీతకళాకారుడు. శ్రీ డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్-జనవరి 22-1900 స్వర్గస్తులైనారు. విధ్యార్థులు, యువత ఇలాంటి శాస్త్రవేత్తలను అనుసరించి వారి అడుగుజాడల్లో నడుస్తూ అనేక పరిశోధనలు చేసి దేశానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## టీడీపీఅధినేత చంద్రబాబుకు భద్రత పెంచిన కేంద్రం.



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 16: గత రెండు రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న సంఘటన కేంద్రం నుంచి వచ్చిన ముఖ్య భద్రతాధికారులు తెలుగుదేశం కార్యాలయం, కరకట్ట వద్ద చంద్ర బాబు నాయుడి నివాసము, గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి కరకట్ట మార్గము తదితరాలను పరిశీలించారు. ఆమేరకు అదనముగా 12ఐ12 రెండు బ్యాచ్ లుగా 24 మంది ఎస్ పి జి బ్లాక్ కాట్ కమెండోలను కేటాయించారు.ఒక పక్క యూపీ సి.ఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ లకు రక్షణ తగ్గించగా, చంద్రబాబుకు రక్షణ పెంచటము ఢిల్లీ పొలిటికల్ సర్కిల్ లలో చర్చనీయాంశమయినది.

# యువత క్రీడల్లో పాల్గొనేలా ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి.

- నంద్యాల జిల్లా బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 16: యువత క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ నంద్యాల జిల్లా పార్లమెంటు కో ఆర్డినేటర్ అభిరుచి మధు పేర్కొన్నారు. శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా నంద్యాల మండలం బిల్లాలాపురం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు కబడ్డీ పోటీలను భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంటు కోఆర్డినేటర్ అభిరుచి మధు పోటీలను పరిశీలించి విజయదలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ కబడ్డీ పోటీలు కాకనూర్ వర్సెస్ డోన్ నియోజకవర్గ ప్యాపిలి మధ్య ఫైనల్ పోటీలను అభిరుచి మధు తిలకించి మొదటి బహుమతి ప్యాపిలి కబడ్డీ టీంకు అందించారు. రెండో బహుమతి కాకునూరు, మూడవ బహుమతి శ్రీరామ్ కబడ్డీ టీం, నాలుగో టీం బిల్లాలాపురం టీములకు అందించారు. ఈ కబడ్డీ పోటీలో నిర్వాహకుడు బిల్లాలాపురం గ్రామం న్యాయవాది ఇమిడి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బిల్లాలాపురం గ్రామ నాయకుడు భూమా రామకృష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ లీడర్లు ఉపేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చల్లా మధు, ఎర్రమల బాలముని, రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, పెద్దకొట్టాల భారతీయ జనతా పార్టీ లీడర్ బి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత

-నిత్యం అప్రమత్తంగా వుండాలి.

-ఏర్పాట్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మరియు ఎస్పీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 16:పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబం ధించి ఆర్జీయం, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూ ముల వద్ద భద్రతా చర్యలు అత్యం త పకడ్బందీగా ఉం డాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిలు భద్రతా సిబ్బందిని ఆదేశించారు. గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను భద్రపరచిన ఆర్జీయం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డులు, జిల్లా ఆర్మ్ పోలీస్ గార్డులు

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మరియు జిల్లా ఎస్పీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 16:పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్జీయం, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలు అత్యంత పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిలు భద్రతా సిబ్బందిని ఆదేశించారు. గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను భద్రపరచిన ఆర్జీయం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు

.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డులు, జిల్లా ఆర్మ్ పోలీస్ గార్డులు, సివిల్ పోలీస్ బందోబస్తు కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. భద్రతా చర్యల్లో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. స్ట్రాంగ్ రూముల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నిరంతరం సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షించేలా పోలీసుల పహారా వుండాలని ఆదేశించారు. డిఎస్పీ స్థాయి అధికారి 24 గంటల పాటు భద్రతను పర్యవేక్షిస్తుంటారన్నారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లను కూడా ఏర్పాటు చేసామన్నారు. స్ట్రాంగ్ రూములు తెరిచే ముందు మరియు మూసే సమయంలో సీసీటీవీ కెమెరాల్లో సీల్ కనిపించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిసి ఫుటేజ్ లు అన్ని కమాండ్ కంట్రోల్ కు కనెక్ట్ చేయబడి... 24 గంటలు సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసు పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎటువంటి గొడవలకు వెళ్లకుండా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం అన్ని భద్రత చర్యలు చేపట్టడం జరిగిందని ప్రజలు రాజకీయ పార్టీలకు ఎక్కడైనా ఇబ్బందులు కలిగిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని.. అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అపోహలు, తప్పుడు సమాచారాలు నమ్మి ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పోలీసు శాఖ తీవ్రంగా పరిగణించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.


# కౌంటింగ్ ఏర్పాట్లకు సిద్ధం చేసుకోండి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 16:
పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీన ఆర్జీఎం, శాంతిరాం ఇంజ నీరింగ్ కాలేజీలలో నిర్వహించే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని రిటర్నింగ్, సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శ కాల మేరకు కౌంటింగ్ ఏర్పాటు చేసుకోవా లన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవ ర్గాలకు సంబంధించి ప్రతీ కౌంటింగ్ టేబుల్ వద్ద సూపర్ వైజర్, అసిస్టెంట్ సూపర్ వైజర్, మైక్రో అబ్జర్వర్ ఉండాలని... ఇందుకు సంబంధించి 760 మంది సిబ్బంది అవసరం అవుతారని ఆ మేరకు సిబ్బందిని సిద్ధం చేయాలని మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. క్యూఆర్ కోడ్ రీడర్, పిజియోన్ హెూల్, డ్రమ్స్, వివి ప్యాడ్ పిజియోన్ హెూల్ తదితర స్టేషనరీ సామాగ్రిని సమకూర్చాలని మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు మెటీరియల్ ను సిద్ధం చేసుకోవాలని ట్రైనింగ్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయిన తరువాతనే ఈవీఎంల లెక్కింపు ప్రారంభించాలన్నారు. అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని... ఆ మేరకు ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారులను సూచిం చారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ పద్మజా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్మికులకు 50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 16:
కోనసీమజిల్లా పి.గన్నవరం మండలం ఊండిమూడిగ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డుప్రమాదంలో మరణించిన 4గురు ముఠా కార్మికుల కుటుంబాలకు 50 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని హమాలీ, జట్టు, ముఠా, కళాసీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్చేసింది. తీవ్రగాయాలపాలైన 4గురు కార్మికులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వమే వైద్య సేవలు అందించాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ ,హమాలీ యూనియన్ నాయకులు జైలాన్ , వీరితోపాటు హమాలీ కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ముఠా కార్మికులకు భద్రత కల్పించడంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. పనిభద్రతలేదు. ప్రమాదాలకు గురైతే పట్టించుకునే దిక్కులేదు. పనిచేస్తూ ప్రమాదంలో గాయపడిన,కాళు -చేతులు, నడుములు విరిగి ప్రాణాలు కోల్పోయిన ముఠా కార్మికుల కుటుంబాలు వీధులపాలవుతున్నాయి. ముఠా కార్మికుల శ్రమ ఫలితంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు, యజమానులకు కోట్లాది రూపాయలు ఆదాయాలు సమకూరుతున్నారు. అయినా ముఠా కార్మికుల సంక్షేమానికి చిల్లిగవ్వ కేటాయించలేదు. ఇప్పటికైనా ముఠాకార్మికులకు, పనిభద్రత, ప్రమాదబీమా, పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ పథకాలతోకూడిన సమగ్ర చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# గవర్నర్ నజీర్ కు చంద్రబాబు లేఖ

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 16:
రాష్ట్ర ప్రభుత్వ ఈ-ఆఫీస్ అప్ గ్రేడ్ చర్యలను నిలిపేయాలని గవర్నర్ అబ్దుల్ నజీర్కు టీడీపీ చీఫ్ చంద్రబాబు లేఖ రాశారు.
'ఈ నెల 17 నుంచి 25 వరకు ఈ-ఆఫీస్ మూసివేతపై మాకు కొన్ని అనుమానాలున్నాయి. కొత్త ప్రభుత్వం వస్తున్న వేళ ఈ-ఆఫీస్ అప్గ్రేడ్ అవసరం లేదు.ఫైల్స్, నోటీస్ ఫైల్స్, రికార్డ్స్ భద్రపరచాలి. అన్ని హెచ్ఐడీ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి' అని ఆయన లేఖలో పేర్కొన్నారు.



# పదకవితా పితామహుడు అన్నమయ్య

## స్వామిని సేవించి తరించిన ధన్యజీవి

తిరుమల,మే16 పదకవితా పితామహుడు, తొలి తెలుగు వాగ్గేయ కారుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు. ఆయన తన కీర్తనలతో వెంకటేశ్వరుడిని సేవించి తరించారు. సుమారు 32,000 కీర్తనలు శ్రీవేంకటేశ్వరుని ప్రీత్యర్థం పాడిన మహోన్నత ధన్యజీవి మన అన్నమయ్య. సర్వజీవులలో సర్వాత్మలకు ఆత్మ అయిన శ్రీహరిని చూస్తూ, తత్ఫలితంగా సమస్తాన్నీ ఆ భగవంతుని సంబంధంలోనే చూసేవాడు, సమస్తం ఆ దేవదేవునిలోనే నిత్యవిలసితమై ఉన్నదని ఎరిగి ఉండేవాడే భాగవతోత్తముడు'.
ఈ నిర్వచనా నికి నిలువెత్తు నిదర్శనం... మన భక్త కవితా పితామహుడు అన్నమయ్య. వారి తల్లిదండ్రులు శ్రీమాన్ నారాయణసూరి, లక్కమాంబ. వైశాఖ పూర్ణిమనాడు జన్మించిన అన్నమయ్య 95 సంవత్సరాలు శ్రీవేంకటేశ్వరుని సంగీతమయ ఆరాధనలో తన్మయులై జీవించారు...శ్రీ వేంకటేశ్వరుడి పరమభక్తుడు, పదకవితాపితామహుడు అయిన అన్నమయ్య తిరుమలలో ఘనముని అనే గురువు వద్ద వైష్ణవమతాన్ని స్వీకరించారు. కానీ వైష్ణవమత ప్రచారకర్త, విశిష్టాద్వైత సిద్ధాంతవేత్త అయిన రామానుజా చార్యులనే పరమగురువుగా భావించారు. ప్రత్యక్షంగా చూడకపోయినా, ఆయన బోధనలనే అనుసరించారు. రామానుజులపై కీర్తనలు కూడా రచించారు. 'గురుకృప వల్లనే వేద రహస్యాలు తెలుసుకోగలి గాను. అహంకారాన్ని పోగొట్టి శరణాగత తత్త్వాన్ని అలవరచారు' అంటూ 'గతులన్ని ఖిలమైన కలియుగ మందును... గతి ఈతడే చూపె ఘన గురు దైవము' అంటూ సంకీర్తించారు. శ్రీమహావిష్ణువు 'నందక'మనే ఖడ్గం అంశతో జన్మించిన అన్నమాచార్యులు భగవదాజ్ఞపైనే రోజుకొక కీర్తన రాసే సంకల్పంతో ముందుకు సాగి,
స్వామి దివ్యానుగ్రహానికి పాత్రులయ్యారు. 'భగవత్కీర్తనతో పరవశించే తన నాలుక ఇతరులను కీర్తించదని' నిక్కచ్చిగా పలికిన కారణంగా ఆయన ఆనాటి రాజు క్రోధానికి గురై, కారాగారానికి కూడ వెళ్ళారు. కానీ, శ్రీవేంకటేశ్వరుని కీర్తనా మహిమతో ఆయన చేతులకు వేసిన గొలుసులు వాటంతటవే తొలగి కింద పడ్డాయి. 'అదివో అల్లదివో శ్రీహరి వాసము..' అంటూ ప్రారంభమైన శ్రీఅన్నమయ్య అద్భుత కీర్తనాఝురి నిరంతరం స్వామివారి సమస్త కల్యాణ గుణాలను, పండుగలను, విలాసాలను, లీలలను, భక్తరక్షణ కార్యాలను ఆద్యంతం అభివర్ణిస్తుంటే, అందరం అలా మైమరిచి, పులకితులం కావాల్సిందే. వారి కీర్తనలలో సుమారు 12,000 మాత్రమే ఇప్పుడు లభ్యమవుతున్నాయి. శ్రీఅన్నమాచార్యులు జన్మించిన ఊరు కడప జిల్లా రాజంపేట తాలూకాలోని తాళ్ళపాక. ఆ ఊరే ఆయనకు ఇంటిపేరు అయింది. తిమ్మక్క, అక్కలమ్మ ఆయన సతీమణులు. అన్నమయ్య వంశీకులుకూడ మంచి కవులు. 'చందమామ రావో జాబిల్లి రావో' అని ఆయన రాసిన పాటను ప్రతీ ఇంట శాశ్వతంగా ప్రేమతో తల్లులు పాడుకుంటారు. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే', 'పొడగం టిమయ్యా మిమ్ము పురుషోత్తమా', 'బ్రహ్మ కడిగిన పాదము', 'కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు
', 'ముద్దుగారే యశోద', 'ఏమొకో చిగురుటధరమున'.. వంటి ఎన్నెన్నో భక్తి కీర్తనలు తిరుమల కొండలలో, భక్తుల గుండెల్లో నిరంతరం మారుమోగుతూనే ఉంటాయి. సంకీర్తనలద్వారా శ్రీవేంకట ేశ్వరుని నిత్యం ఆరాధించే సంప్రదాయాన్ని అన్నమయ్య తన తర్వాత తన పుత్రుడైన పెదతిరుమలయ్యకు అందించారు. వారే తన తండ్రి కీర్తనలను రాగి ఫలకాలపై రాయించి ఉంచడంతో నేటికి అవి మనకు భాగ్యవశాత్తుగా లభిస్తున్నాయి.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పిడుగు పడి ఇద్దరు మృతి



రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికిపిడుగు పడి ఇద్దరు వ్యక్తులు మృతి( చెందారు.తంగళ్లపల్లి మండలం భరత్‌నగర్‌లో పిడుగుపాటుకు రామడుగు చంద్రయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లిలో కంబాల శ్రీనివాస్ మృతి చెందగా మరో ముగ్గురికి గాయాల య్యాయి. కాగా, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు రహదారుల పక్కన చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల ఇండ్ల పైక్కులు గాలికి కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. రాకపోకలకు అంత ˇరాయం ఏర్పడటంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

## కలుషిత నీరు త్రాగి పలువురికి అస్వస్థత.

### -పరామర్శించిన శిల్పా భువనేశ్వర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు మే 16:
బండి ఆత్మకూరు మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో కలుషిత నీరు త్రాగి పలువురు అస్వస్థతకు గురై నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో చేరారు.పార్టీ నాయకుల ద్వారా విష యం తెలుసుకున్న శ్రీశైలం నియోజ కవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి బాధితులను పరామర్శించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు బాధితులను పరామర్శించి డీఎంహెచ్వో మరియు హాస్పిటల్ సూపరిండెంట్ తో మాట్లాడి వారికి అన్ని వైద్య సహాయాలు అందేలా చూడాలని కోరానని తెలిపారు.బాధితులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ఎప్పుడు ఏ అవసరమైన ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.గత ప్రభుత్వంతో పోల్చుకుంటే జగనన్న ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ హాస్పిటల్ లలో వైద్య సదుపాయాలు చాలా బాగున్నాయని మునుపటి కంటే చాలా వరకు మెరుగు పడ్డాయాని సంతోషాన్ని వ్యక్తం చేశారు.బాధితులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## ప్రజలు చంద్రబాబు సంక్షేమం అభివృద్ధిని కోరుకున్నారు.

### -అంచనాలు సర్వేలను మించిన భారీ విజయం టిడిపి జనసేన బిజెపి కూటమి సాధించబోతుంది.

### -టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్.



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 16: రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు గారితోనే సంక్షేమం అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం సాధ్యమని విశ్వసించారని రాష్ట్రంలో ఉన్న ప్రజలే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఖండాంతరాలు దాటి వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నారని అంచనాలు సర్వేలను మించిన భారీ విజయం టిడిపి జనసేన బిజెపి కూటమి సాధించబోతుందని రౌడీ రాజ్యం పోయి ప్రజాస్వా మ్యరాజ్యం వస్తుందని మంచిరోజులు వస్తాయని ప్రజలు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకునేం దుకు సిద్ధంగా ఉన్నారని.జగన్ మోహన్ రెడ్డి తానే ముఖ్యమంత్రి అవుతారని అనుకుని ఇంకా పగటి కలలు కనడం హాస్యాస్పదంగా ఉందని ప్రజలు మాకు సంక్షేమం వద్దు అభివృద్ధి వద్దు రాజధాని నిర్మాణం అసలే వద్దు జగన్ ముఖ్యమంత్రి అయితే చాలు అని వైసిపికి ఎగబడి ఓట్లేసినట్లుగా భ్రమలో ఉన్నారని జగన్నాటకానికి ప్రజలు ముగింపు పలికారని జగన్ మోహన్ రెడ్డి కలల మోహన్ రెడ్డిగా మిగిలిపోతారని అన్నారు.వైసిపి నేతలు పల్నాడు రాయలసీమ తదితర ప్రాంతాల్లో ఓటమి ఖాయమని గ్రహించి ఓర్వలేక దాడులు దౌర్జన్యాలు చేస్తున్నా జగన్ మోహన్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన కనుసన్నల్లోనే పదవుల కోసం అమాయకుల రక్తం చిందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.విధ్వంసాలకు పాల్పడిన వైసిపి నేతలంతా డిజిపికి ఫిర్యాదు చేయడం దొంగలే దొంగ దొంగ అని కేకలు పెట్టినట్లు విడ్డూరంగా ఉందని కొర్రపాటి తెలిపారు.


## తెలంగాణకు భారీ వర్ష సూచన.. హెచ్చరించిన ఐఎండీ



తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోసర్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది.గురువారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురస్తాయని పేర్కొంది.
రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరా బాద్, మల్కాజ్‌గిరి, వికారా బాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తా యని.. ఉరుములు, మెరుపులతో వానలు పడు తాయని తెలిపింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గి రి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది.18 నుంచి 20 వరకు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వివరించింది.
ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, నిర్మల్, మెదక్, సూర్యాపేటతోపాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

## లబ్దిదారుల ఖాతాల్లోనగదు జమ

### డిబిటి పథకాల కింద నిధులు విడుదల



అమరావతి,మే16 :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ముందు రాజకీయ దుమారానికి కారణమైన డీబీటీ పథకాల నిధుల విడుదల ప్రారంభమైంది. దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ప్రభుత్వం ఇచ్చింది. బుధవారం నుంచి నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు పేర్కొంది. బుధవారం ఒక్కరోజే లబ్దిదారుల ఖాత్లాలో నిధులు జమ చేశామని ప్రభుత్వం వెల్లడించింది. ఆసరా పథకం కింద 1480 కోట్ల రూపాయలు విద్యాదీవెన కింద 502 కోట్లు విడుదల చేశారు. అన్ని పథకాలకు త్వరలోనే పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. రెండు మూడు రోజుల్లో అన్ని పథకాలకు నిధుల విడుదల పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. జనవరి నుంచి వివిధ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం పోలింగ్‌కు రెండు రోజుల ముందు విడుదల చేయాలని ప్రయత్నించింది. దీనిపై ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పింది. ఇలా నిధులు విడుదల చేస్తే కచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపినట్టు అవుతుందని అభిప్రాయపడిందని పేర్కొంది. ఈ వివాదం కోర్టు వరకు వెళ్లింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై వైసీపీ సానుభూతిపరులు, పథకాల లబ్దిదారులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఒక్కరోజు సమయం ఇచ్చి లబ్దిదారుల ఖాతాల్లో నగదు వేయాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా ప్రచార ఆర్భాటాలు లేకుండా సైలెంట్‌గా పక్రియ పూర్తి చేయాలని తెలిపింది. నాయకులు కూడా దీనిపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని ఆదేశించింది. దీనిపై కూడా ఎన్నికల సంఘం అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఇన్ని రోజుల నుంచి ఇవ్వకుండా ఇప్పుడే ఇవ్వడానికి కారణాలు చెప్పాలని, అసలు అంత డబ్బులు ఇప్పుడు ఎక్కడ సర్దుబాటు చేస్తున్నారని ప్రశ్నించింది.
ఎన్నికల సంఘం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో పోలింగ్‌కు ముందు రోజు పడాల్సిన నిధులు ఖాతాల్లో జమ కాకుండా పోయాయి. అయితే కోర్టులో వాదన సందర్భంగా పోలింగ్ తర్వాత రోజు నుంచి లబ్దిదారుల ఖాతాల్లో వేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. దీంతో పోలింగ్ ముగియడంతో నిధుల పంపిణీ మొదలైంది.

## ఐడీఎఫ్ పొరపాటు.. సొంత సైనికులను కోల్పోయిన ఇజ్రాయెల్



అంతర్జాతీయ సమాజం నుంచి వ్యతిరేకత వస్తున్నప్పటికీ.. గాజాలోని రఫా నగరంలో దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్ కు భారీ షాక్ తగిలింది.
తన ఆర్మీ చేతిలో సొంత సైనికుల్నే కోల్పోయింది. ఇజ్రాయెల్ సైన్యం ఉన్న భవనం వైపు ట్యాంకులు పొరపాటున గుండ్లు పేల్చడంతో.. ఐదుగురు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. బుధవారం రాత్రి ఈ ఘటన జరిగిందని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే.. ఇది గాజాలోని ఉత్తరభాగంలో చోటుచేసుకుంది.హమాస్ దాడి తర్వాత గాజాపై ఇజ్రాయెల్ ప్రతిదాడి మొదలుపెట్టింది. ఏడు నెలల క్రితం మొదలైన పోరులో బెంజమిన్ నెతన్యాహూ ప్రభుత్వం ఇలా సైన్యాన్ని కోల్పోవడం ఇదే తొలిసారి. కొన్ని మీటర్ల దూరంలో ఉన్న ట్యాంకులు ఒక ఆయుధాన్ని గుర్తించడంతో కాల్పులు ప్రారంభించినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. గతంలో ఐడీఎఫ్ బలగాలు ఇలాంటి పొరపాటే చేశాయి. శత్రువులుగా పొరపాటుపడి హమాస్ చెరలో బందీలుగా ఉన్నవారిలో ముగ్గురిని కాల్చి చంపాయి. "షెజైయాలో జరుగుతున్న దాడుల్లో పొరపాటున ముగ్గురు బందీలపై కాల్పులు జరిపాం. దీంతో వారు మృతి చెందారు" అని అప్పట్లో వెల్లడించింది. మొత్తం ఇజ్రాయెల్ ఇప్పటివరకు 278 మంది సైనికుల్ని కోల్పోయింది.